


# నవభూమి

జిల్లా అనుబంధం

01 సెప్టెంబర్,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# గణేష్ నవరాత్రులు ఐక్యత సోదరభావానికి ప్రతీక

❑ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆదివారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఉత్సవ కమిటీ లతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు మంచి ఆలోచనలు సత్సంకల్పాలను పెంచుతాయి శాంతి సౌభ్రాతృత్వంతో ఉత్సావాలు జరుపుకోవాలి అన్నదానం మానవ సేవలో అత్యున్నతమైనది ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం వినాయక పూజతో సమానం అన్నారు. ఉత్సవ కమిటీలను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాబీర్ పాషా ను ఉత్సవ కమిటీ వారు సన్మానించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.2500లు ఇవ్వాలి

❑ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలి

❑ పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు తోడెం దుర్గ డిమాండ్







**ములకలపల్లి ఆగస్టు 31 నవభూమి:** మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2500 రూపాయలు ప్రతి మహిళ అకౌంట్ లో జమ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల పరిధిలో మూకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రతి మహిళా ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని విధాలుగా సమాన హక్కులు కల్పించాలని, మహిళల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలు ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని, గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టి కుటుంబాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మనివ్వడం సరికాదని, మద్యానికి పద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని, ప్రభుత్వాం మాత్రం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో దోమలు ప్రబలి ప్రతి ఇంటిలో విష జ్వరాల బారిన పడుతున్న ప్రభుత్వాం మాత్రం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం వైద్య అధికారులను ఆదేశించి వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో బ్లీచింగ్ శానిటరీ,క్లీనింగ్ వంటి పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ మహిళలను ఉద్దేశించి సమాజంలో మహిళల మీద జరుగుతున్న దాడులు అరికట్టాలని, సమాజంలో స్త్రీ పురుషులు వంటి భేదాలు లేకుండా ఇద్దరికీ సమాన హక్కులు కల్పించి మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు, పౌర హక్కుల సంఘం నాయకులు బండారి నాగేంద్రబాబు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ప్రవేశపెట్టడం జరిగింది. సంఘ అధ్యక్ష,కార్యదర్శులుగా మడకం విజయ, కల్లూరి పద్మ, ఉపాధ్యక్షులు ఇర్పా తులసమ్మ, సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల, కోశాధికారిగా తురసం భవాని ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా సున్నం రమాదేవి, పదం పాపమ్మ, సోడే ముత్తమ్మ, ఈసం శ్రీలత, పొడియం పుష్ప, సోయం సుహాసిని, బండారు సుహాసిని, ఈర్ప జయమ్మ, పాయం వెంకటమ్మ, కనకం దుర్గ, పద్దం శ్యామల తదితరులను మండల సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు తాటి రత్తమ్మ, మండల మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది

# ఎన్‌హెచ్ అధికార్లు గాలికి వదిలేశారు

❑ ఎస్సై రమణా రెడ్డి గోతులు పూడ్పించారు

❑ అభినందనలు అందుకున్నారు




**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం, ఇల్లందు జాతీయ రహదారి గోతులతో నిండి పోయి వాహనదారుల సహనానికి పరీక్షగా ప్రాణంతకంగా మారింది. ఎన్ హెచ్ అధికారులు దీని బాగోగులు పట్టించుకోకపోవడంతో ఇదంతా మీడియాలో సామాజిక మధ్యమాల్లో చూసి తన వంతు సామాజిక బాధ్యతగా లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి రంగంలో దిగారు. క్రషర్ వేస్ట్ తెప్పించి గోతులు పూడ్పించారు. కాగా గిరిప్రసాద్ కాలనీ నుండీ కిందకు వచ్చే నీళ్లు రోడ్డును పాడు చేస్తున్నాయి. నీళ్లుపోయే దారి లేక ఆ నీరంతా రోడ్డుపై చేరుతోంది. భారీ వాహనాల రాకపోకల వల్ల నీరు ఆగిన చోట రోడ్డు శిదిలం అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు నీరు మళ్లించేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఎస్సై రమణా రెడ్డి చొరవను పలువురు అభినందిస్తున్నారు.

# భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

❑ కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూ సమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు, భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. కావున జిల్లా ప్రజలందరూ తమ డివిజన్ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నేడు ప్రజావాణి: జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకం గా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభ మవు తుందని కలెక్టర్ పేర్కొన్నారు

## భవిత డిఫెన్స్ అకాడమీలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**ఏర్రుపాలెం, నవభూమి, ఆగస్టు31:** మండల కేంద్రం ఎర్రుపాలెంలోని భవిత డిఫెన్స్ అకాడమీలో ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అకాడమీలో ఏర్పాటుచేసిన గత ఐదు రోజులుగా పూజలు అందుకుంటున్న గణేష్ మండపం వద్ద యాజమాన్యం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి అనంతరం మేళ తాళాలతో గణేశుడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అకాడమీ అధ్యాపకులు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడీ తల్లిపై రాహుల్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నిరసన



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 31:** బీహార్ లోని పాట్నాలో రాహుల్ గాంధీ అధికార ఓటు యాత్రలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని ఆదివారం మండలబిజెపిపార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం ఎర్రుపాలెంలోని రింగు సెంటర్ లో భారతీయ జనతాపార్టీ నాయకులు నరేంద్ర మోడి మాతృమూర్తి పై రాహూల్ గాంధీ మాట్లాడిన అవమానకరమైన మాటల తీరును నిరసిస్తూ మండల భాజపా నాయకులు నిరసన కార్యక్రమంనిర్వహించినినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులు కత్తిరవి,లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు కాలసాని రాంబాబు, పుప్పాల చంద్రమౌళి పాల్గొన్నారు

## రైలు కిందపడి వృద్ధురాలి ఆత్మహత్య



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు31:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మిద్దె మేరమ్మ (72)భర్త ప్రకాశం, ఆదివారం ఉదయం సుమారు10 గంటల కంటే ముందు ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో గూడ్స్ రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు బనిగళ్ళపాడుకు చెందిన మిద్దె మేరమ్మ ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపనతో కిలోమీటర్ నెంబర్.544/5-5ఏ,బిడి లైన్ ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ నందు గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.ఈ కేసును ఖమ్మం ఎస్హెచ్ఓ కే శ్రీనివాసరావు రిజిస్టర్ చేయగా మధిర అవుట్ పోస్ట్ రైల్వే ఇన్చార్జ్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. మేరమ్మ మృతివార్తను కుటుంబసభ్యులకు తెలియ పరచి ఆర్కే ఫౌండేషన్ దోర్నాలరామకృష్ణ ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టంకు తరలించి తదనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,నవభూమి, ఆగష్టు 31 :** మహా గణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామేపల్లి%జూ%మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది.వందలా ది మంది పాల్గొన్న అన్నదాన కార్యక్రమంను ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం మల్లిబాబు యా దవ్ మాట్లాడుతూ దేశ వ్యా ప్తంగా దాదాపు 130 సంవత్స రముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో, భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్యక్రమాలను శాంతియుతంగా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని,భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటుపల్లి



వెంకట్రావు,దిండిగల శబరి నాథ్,భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, తోటకూరి నరసింహారావు, పగిడిపల్లి రాములు,దొడ్డ శ్రీను,ఎర్రగడ్డ చంద్రయ్య,కత్రోజ్ రామయ్య,డేరంగుల తిరపయ్య, కె.నరసింహారావు,నాగండ్ల పిచ్చయ్య,చింతల వెంకటే శ్వర్లు,దుద్దుకూరి ఉపేందర్, గంట శ్రీను,పబ్బతి నరసింహారావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోగ్గూడెంలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

- దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ విడుదల
- మన ఆరోగ్యం మన చేతుల్లోనే
- పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్

**కామేపల్లి, నవభూమి,ఆగష్టు 31 :** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఆదివారం ముమ్మరంగా క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు.వర్షాకాలం దృష్ట్యా మంచినీటి వనరులలో క్లోరినేషన్ నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా నిల్వనీటి గుంటలలో ఆయిల్ బాల్స్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభా గ్యం అన్నారు.పరిశుభ్రతను పాటించి వ్యాధుల బారిన పడకుండా



ఉండి అభివృద్ధి చెంది ప్రజలు ప్రగతి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఎంపీడీవో జీ.రవీందర్, పంచాయతీ స్పెషలాఫీసర్ బి.తారా దేవి సూచన మేరకు నిర్వహించిన ఈ పారిశుధ్య కార్యక్రమాలలో లోకల్ పంప్ ఆపరేటర్ జర్పుల హేమ్లా, పంచాయతీ గుమస్తా జర్పుల తిలక్,మల్టీ పర్పస్ వర్కర్ జర్పుల బాలు, స్థానికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ టౌన్ ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణములోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము నిర్వహించారు. అన్నప్రా శనలు, వాహన పూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,



దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు, పెండ్లి రామిరెడ్డి,చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, చెరుకూరి శేఖర్ బాబు దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

**దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాలు దరఖాస్తులకు ఆహ్వానం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీదేవి శరన్న వ రాత్రి ( దసరా) మహోత్సవములలో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి గల కళాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి గల కళాకారులను సెప్టెంబర్ 5 లోపు తమ దరఖాస్తులను దేవస్థాన కార్యాలయంలో అందించాలని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజినీకుమారి తెలిపారు. తదుపరి వచ్చిన దరఖాస్తులను పరికణంలోకి రాదని తెలిపారు.

## సరస్వతి పూజ



**ఖమ్మం నవభూమి ఆగస్టు 31 :** నగరంలోని జయనగర్ కాలనీ ఆదిత్య ఇంక్లేన్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో సామూహిక సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులు

# బిఆర్ఎస్ మండల రథ సారథిగా చాపలమడుగు

- తొలిసారి దళిత నాయకునికి అవకాశం
- స్థానిక ఎన్నికల వేళ పదును పెడుతున్న పెడుతున్న బిఆర్ఎస్




**జూలూరుపాడు, ఆగస్ట్ 31 (నవభూమి ప్రతినిధి)-** భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ మండల అధ్యక్షునిగా సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రాంమ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఏవిఆర్ వేడుకల మందిరంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పార్టీ వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరి బాబు,ఎల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పార్టి శ్రేణులు హాజరై ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుని గా ఎన్నికైన చాపలమడుగు రాం మ్మూర్తి బి ఆర్ ఎస్ ఆవిర్భావం తర్వాత అధ్యక్షునిగా ఎన్నికైన మూడవ వ్యక్తి.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధ్యక్షునిగా వ్యవహరించిన కాకర్ల మాజీ ఎం పి టి సి పొన్నేకంటి సతీష్ కుమార్ ఎన్నికల అనంతరం హస్తం గూటికి చేరటంతో ఖాళి అయింది. స్థానిక ఎన్నికల వేళ మండల పరిధిలో దళిత నాయకునికి అవకాశం ఇవ్వటంలో కారు పార్టీ రాజకీయ చతురత ప్రదర్శించింది.అనేక మంది నాయకులు కారు దిగి అధికార పార్టీలో చేరుతున్న కీలక తరుణంలో రాంమూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశానికి కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో అధిక



సంఖ్యలో హాజరుకావడంతో కేడర్ లో హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని కార్యకర్తలు సన్మానించి మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాంమూర్తి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కి కార్యకర్తల బలం మెండుగా ఉంది. బి ఆర్ ఎస్ హయాంలో కే సి ఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కళ్ళ ముందు ఉన్నాయని అవే రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అలవి కాని హామీలతో కాంగ్రెస్ చతికలబడిందన్నారు.వారి వైఫల్యాలే బి ఆర్ ఎస్ పార్టీ గెలుపుకు మెట్లని అన్నారు.స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దుద్దుకూరి కృష్ణప్రసాద్, తాళ్లూరి రామారావు,బుడిపూడి ప్రభాకర్,పోతురాజు రామారావు,సిరంశెట్టి రామారావు,రాయపాటి వెంకటేశ్వర్లు, బోగిన్ని కృష్ణ, నిమ్మటూరి కనకయ్య,మాలోత్ స్వామి, బాదావత్ వెంకట్రామ్, భూక్యా సేవ్యా,భూక్యా రాములు,తాళ్లూరి పుల్లయ్య, వాడ వెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, యల్లంకి నాగేశ్వరావు, మోదుగు నరసింహారావు, ఇస్రం రవి, పదిమల రాంబాబు, శేషగిరి, గణేష్, చందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల ఇబ్బందులను తీర్చిన తల్లాడ ఎస్ఐ





**తల్లాడ, నవభూమి, ఆగస్టు 31:** తల్లాడ గ్రామంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు అకాల వర్షాల కారణంగా లోతుగా గుంటలు ఏర్పడినాయి. ఈ విషయాన్ని గురించి అనేక పత్రికలు వార్తల్లో ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గుంటలను పూడ్చివేయడం జరిగింది .నిరంతరం భారీ వాహనాలు తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి రాజమండ్రి, భద్రాచలం ,ఖమ్మం, మూడు కూడలి రహదారి కనుక ప్రజల ఇబ్బందులు గమనించి. స్పందించి గ్రావెల్స్ తో ఆ గుంట పూడ్చిదాన్ని పూర్తిగా లెవెల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ ప్రత్యేకంగా తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికికృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్ జిల్లా పర్యటనను జయప్రదం చేయాలి

- మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, బాణోత్ హరిప్రియ నాయక్

**టేకులపల్లి ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. మండల కేంద్రంలో ఇల్లందు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వచ్చె నెల 10,11 తేదీల్లో రెండ్రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నారని, పర్యటను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు సీతారామ నిళ్లు భద్రాది జిల్లాలో లేకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రైతుల కష్టాలను చూస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని దుయ్యబట్టారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని తెలపారు. కాంగ్రెస్ పార్టీలో స్థాని ఎన్నికల్లో పోటీల్లో అభ్యర్థులు కరువయ్యారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా ఉండి బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు పెడుతున్నారని, కేసులు, బెదిరింపులకు భయపడమని అన్నారు. గతంలో శంకుస్థాపన చేసిన వాటిని కూల్చి వాటినే







మళ్ళి చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ పర్యటన అంటేనే కాంగ్రెస్ నాయకులకు వెన్నులో వణకు పడుతుందని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయల చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు దేవీలాల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామేపల్లి చిదంబరం, టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మర వరప్రసాద్, ఇల్లందు వైస్ ఎంపీపీ ప్రమోద్, ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్, బయ్యారం మండల అధ్యక్షులు గణేష్, కామేపల్లి అధ్యక్షులు అచ్చయ్య, గార్ల అధ్యక్షులు లక్ష్మణ్, ఇల్లందు టౌన్ నాయకులు సీలివేరు సత్యనారాయణ, జేకే శ్రీను, వెంకటేశ్వర్లు, టేకులపల్లి ప్రధాన కార్యదర్శి బోడ బాలు, నాయకులు రాధ, సత్యనారాయణ, కంభంపాటి రేణుక, ఆమెడ రేణుక, ధనలక్ష్మి, బానోత్ రామా నాయక్, అప్పారావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ చెక్ పోస్టుల ఎత్తివేత ఎప్పుడు?

- ఆచరణకు నోచని ప్రభుత్వ ఆదేశాలు

**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం లో సరిహద్దు రవాణా శాఖ చెక్ పోస్ట్ లు ఎత్తేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఈ నెల 28న ఉత్తర్వులు జారీ చేశారు. అవి సంబంధిత అధికారులకు అందాయి. అయినా ఇంకా రాష్ట్రం లో ఈ రవాణా శాఖ చెక్ పోస్ట్ లు కొనసాగుతున్నాయి. ఇవి కలెక్షన్ కేంద్రాలుగా మారాయి అన్న విమర్శలు ఉన్నాయి. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట రవాణా శాఖ చెక్ పోస్ట్ పై ఏసీబీ ఆకస్మికంగా దాడి చేసి తనిఖీలు నిర్వహిస్తే ఉండాల్సిన దానికన్నా అదనంగా నగదు లభించింది. దీనిపై ప్రభుత్వానికి ఏసీబీ నివేదిక ఇచ్చింది. ప్రభుత్వం ఏ చర్య తీసుకోలేదు. దీన్ని బట్టి ప్రభుత్వం కూడా చెక్ పోస్టుల్లో అక్రమాలకు రైట్ చెప్పిందా అన్న అనుమానం వ్యక్తం అయింది. వాస్తవంగా దేశం లో ఈ సరిహద్దు చెకపోస్ట్ లు ఎత్తి వేయాలని కేంద్రం ఎప్పుడో ఆదేశించింది. అయినా తెలంగాణ లో వీటిని చాలా కాలం గా కొనసాగిస్తూనే ఉన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాలోని పాల్వంచ లో ఏడుగురు, అశ్వారావుపేట లో 12 నుండీ 14 మంది ఎంవిఐ లు, ఏఎంవిఐ లు పని చేసేవారు. ఇప్పుడు పాల్వంచ లో అధికారికంగా ఒకరు, అదనంగా మరో ఇద్దరు, అశ్వారావుపేట లో ఇద్దరే పని చేస్తున్నారు. గతం ఒక్కక్కరు రూ.పది లక్షలు టార్గెట్ పూర్తి చేసి ప్రభుత్వ ఆదాయం పెంచే వారు. ఇప్పుడున్న అధికారులు పది లక్షల చొప్పున లక్ష్యం సాధిస్తున్నారు. మిగతా వాళ్ళు రోడ్డు పైనే ఎన్ఫోర్సెమెంట్ చేసి ప్రభుత్వానికి ఆదాయం తెస్తున్నారు. అదనంగా ఈ చెక్ పోస్ట్ లు ఉండి కూడా ఉపయోగం లేదని తాత్కాలిక పెర్మిట్లు ఆన్ లైన్ లో వాహన్ అనే సైట్ లో తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ప్రభుత్వం ఇచ్చిన చెక్ పోస్ట్ ల ఎత్తి వేత ఆదేశాలు వెంటనే అమల్లోకి రావలసి ఉండగా వాటిని ఏదో ఒక వంక తో ఒకటిరెండు నెలలుకొనసాగించాలని పెద్ద ఎత్తున రవాణా శాఖ లో లాబీయింగ్ చేస్తున్నట్టు వినవస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై రవాణా శాఖ కమీషనర్ తగిన అనుబంధ ఆదేశాలు ఇవ్వాలి. కానీ అవి వెంటనే రాకపోవడం వెనుక కొందరి లాబీయింగ్ పని చేస్తుందా! ప్రభుత్వ ఆదేశాలు తూ తూ మంత్రమేనా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. చూడాలి ప్రభుత్వం ఏం చేస్తుందో, రవాణా శాఖ కమీషనర్ ఏం చేస్తారో?



# పంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**గార్ల, నవభూమి, ఆగస్టు 31:** మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పెండింగ్ లో ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు మొగిలి వెంకన్న అన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని, పార్టీ లకు అతీతంగా ప్రజలు తనకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. గార్ల మేజర్ గ్రామ పంచాయతీలో క్రీడా మైదానం, డ్రైనేజీ వ్యవస్థ, తదితర ప్రధాన సమస్యలు ప్రజలు ఆందోళన చెందుతున్నారని, పంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులు పంచాయతీ అభివృద్ధి వెచ్చిస్తామన్నారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు

# ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**గార్ల, నవభూమి, ఆగస్టు 31:** ప్రియాదర్శిని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గార్ల మండలం జీవంచిపల్లి గ్రామంలో మహా గణేషుని మండపం వద్ద మహా అన్నదాని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వడ్లమూడి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రియాదర్శిని యూత్ వ్యవస్థాపకుడు, ఆబ్కారీ శాఖ ఏఎస్ఐ వడ్లమూడి నాగేశ్వరరావు, లు అన్నదానానికి అవసరమైన సామగ్రిని అందించగా ఈ కార్యక్రమాన్ని దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, హతీరాం నాయక్, కమిటీ సభ్యులు రావూరి ప్రశాంత్, నంద కుమార స్వామి, మద్దోజు నరేష్, పి రోహిత్,బుడిమ సందీప్, మేకల సందీప్, యువ శంకర్ బత్తుల సాయి, నాయిని వినయ్, మరేడి రోహిత్,మారెడి విశాల్,నేలం సాయి, పెద్దపంగి బాను, ఎడ్ల కిరణ్ మేకల భాను.నాయిని శ్రీకాంత్, వడ్డేపల్లి మహేష్, నేలం శ్రీనివాస్, గోరంట్ల నరసింహారావు, కాగితాల నరేందర్, కాగితాల మహేందర్, కాగితాల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా నాయకురాళ్ళ అరెస్టు సరికాదు

**గార్ల, నవభూమి, ఆగస్టు 31:** ఓటరు ఆధార్ యాత్రలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన తల్లిని దూషించడాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన బిజెపి మహిళా మోర్చా నాయకురాళ్ళను పోలీసులు ముందస్తుగా అరెస్టు చెయడం సరికాదని మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి అన్నారు. ఈ సంఘటన పై కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయుల పేర్లు తొలగించడం జరిగిన ఇబ్బందులకు సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల మోర్చా అధ్యక్షురాలు అజ్మీరా సుమలత, జంపాల శ్రీను,రాంబాబు, పాల్గొన్నారు



# మిట్టగూడెం గ్రామంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా కార్యక్రమం

- పాల్గొన్న గరికపాటి అంజన్ రావు దంపతులు
- ఫ్రెండ్స్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం



**అశ్వాపురం ఆగస్టు 31 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్ట గూడెం గ్రామంలో 24వ పంచమ రాత్రోత్సవముల సన్నిది నందు కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పంచమి రాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఆఖరి రోజు మహా గణనాథుడికి గరికపాటి అంజన్ రావు - నాగరాజు కుమారి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసినారు. ఉత్సవ కమిటీ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రసాద దాతలు వాసిరెడ్డి రమేష్ బాబు బ్రదర్స్, గరికపాటి అంజన్ రావు దంపతులు, మేకల నవీన్, గజ్జల లక్ష్మారెడ్డి, ఆటో శంకర్, అశ్వాపురం కూరగాయల మార్కెట్ చారి, వంట మాస్టర్ తోగుగూడెం సత్యనారాయణ చారి ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినారు. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని దేవుని కృప మిట్ట గూడెం గ్రామపంచాయతీ ప్రజలను పాడిపంటలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులా తూగాలని కోరినారు.







అనంతరం లడ్డు కలశం వేలం పాటలో బాలచందర్, నీరుకొండ కిరణ్ అధిక సంఖ్యలో పాట పాడుకొని కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుని మేళతాళాలతో బజాభజంత్రీలతో కోలాటాలతో అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగింపు చేసుకుంటూ గోదావరి నదిలో నిమజ్జనం చేసినారు. ఈ కార్యక్రమంలో గరికపాటి అంజన్ రావు దంపతులు, నీరుకొండ కిరణ్ దంపతులు, గజ్జల దేవేందర్ దంపతులు, గజ్జల పరమానంద రెడ్డి, షారుక్, నీరుకొండ శశిధర్, వాసిరెడ్డి నవీన్, బాలచందర్, బన్ను సాయి, మేకల రాంబాబు, ఐతం సత్యనారాయణ, కొండూరు దానయ్య, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు - స్థానిక ఉత్సవ కమిటీ, సభ్యులు, గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మహిళా ఉత్సవ కమిటీని అభినందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లగడపాటి రమేష్

**కొత్తగూడెం ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** శ్రీనగర్ కాలనీ అంగన్వాడి సెంటర్ వద్ద మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఐకమత్యంతో విజయవంతంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా ఉంటున్నారని, వీరికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి శుభాశీస్సులతో మన గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ కమిటీ



సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుదాం

- సీఐటీయు మండల నూతన కమిటీ ఎన్నిక

**కారేపల్లి, నవభూమి , ఆగష్టు 31:** పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు. నెలవారి వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు అవస్థల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు, మరమ్మత్తులు చేయలేక పంచాయతీ ప్రజల ఈసడిరపులకు గురవుతున్నారన్నారు.




పోరాటాలతోనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సాధ్యమన్నారు. నూతన కమిటీ ఎన్నిక గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె.హుస్సెన్, శాతురాజుపల్లి నాగేశ్వరరావు తో పాటు మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వరదలు ప్రకృతి విపత్తు కాదు - పాలకుల దోపిడీ విధానాలే

## రైతుకూలీ సంఘం నాయకులు మోకాళ్ళ సమ్మయ్య



**గుండాల ఆగస్టు 31 నవభూమి:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల లక్షల ఎకరాల్లో పంట, నగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నివాసాలు పూర్తిగా జలమయం అయినాయి. రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు శిథిలమై సంబంధాలు తెగిపోయాయి. ప్రకృతి విపత్తు అంటూ ప్రభుత్వం తన అసమర్థతను దాసుకోవడం సిగ్గుచేటు. ప్రభుత్వం చెప్పే మాటలన్నీ పచ్చి బూటకం అని రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మయ్య అన్నారు. చెరువులు, నాలాలు, కుంటలు కబ్జా చేయడం వల్ల నగరాల్లో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. అడవులను అన్యాక్రాంతం చేస్తు అంబానీ, ఆదాని ఇతర కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేయడం వల్ల నాసిరకం నిర్మాణాలతో చెక్ డ్యాంలు, అనకట్టలు నిర్మించడం వల్ల లక్షల కోట్ల రూపాయల ప్రజల ధనం నీటి పాలైపోయింది అనడంలో సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగం యూరియా కొరతతో పంటలు కాపాడుకొనుటకు నానాయాతనలు పడుతుంటే వరదలు పంటలను పూర్తిగా మింగేసాయి. వరి పొలాల్లో పంట చేలల్లో ఇసుక మేటలు వేసి రైతును కుదేలును చేసాయి. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం వారు వేసే ఎంగిలి మెతుకుల కోసం ప్రభుత్వాలు ప్రజాద్రోహం చేస్తున్నాయి. వరదపై సమీక్ష జరుపుతాం, ప్రజలకు నష్టపరిహారం ఇస్తాం అని చెప్పే ప్రభుత్వ వాగ్దానాలన్ని మరొకసారి ప్రజలను వంచించడానికే అనేది నిజం ఆయన అన్నారు. ప్రజలకు నష్ట పరిహారం చెల్లింపుల పేర భారీ మొత్తంలో స్కాం చేయడానికి అధికార యంత్రాంగం కుయుక్తులు పన్నుతుంది. వరదల్లో నష్టపోయిన పజలకు ఇల్లు, తాగునీరు, రోడ్ల సౌకర్యాలను యుద్ధ ప్రాతిపాదికన అందించాలని రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార, వాణిజ్య పంటల నష్టాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వరి ఎకరాకు 50 వేలు వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి, పెసర, కంది, పల్లి, ఇతర పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం, అతి నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో రైతాంగం యూరియా కొరత ఎదుర్కొంటుంది. ఖరీఫ్ లో రాష్ట్రానికి 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా 31 ఆగస్టు 2025 వరకు సరఫరా చేయాలి. కాని కేవలం 5.42లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా కావడం అందులో అధికభాగం ప్రైవేట్ సంస్థలకు వెళ్లడం వల్ల పంట రక్షణ కోసం అన్నదాత అధికారుల కాళ్ళు మొక్కే దుస్థితి రాష్ట్రంలో నెలకొనడం విచారించవలసిన విషయం. ఆర్ ఎఫ్ సి ఎల్ సాంకేతిక లోపాన్ని సాకుచూపుతూ యూరియా సరఫరాపై కల్లబొల్లి మాటలు చెప్పుతున్నారు. తక్షణమే యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో జరుతున్న అక్రమ విక్రయాలను, కల్తీ వితనాలను అరికట్టె తగుచర్యలు తీసుకోవాలని రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది. వరద నష్టలపై, యూరియా సరఫరా లోపాలపై ప్రభుత్వం స్పందించని యెడల రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం మోకాళ్ళ సమ్మయ్య అన్నారు.

# ప్రధాని తల్లి అవమానంపై నిరసనకు పోలీస్‌ల అడ్డుకట్ట

## బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వర రావు హౌస్ అరెస్టు

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 31:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును కూకట్‌పల్లి పోలీసులు గృహనిర్బంధం చేశారు. దీంతో ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంటుందని, కానీ పోలీసులు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజల్ని అవమానించినట్లేనని, రాహుల్ గాంధీ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# చుంచుపల్లి తండా గ్రామ అభివృద్ధికి ప్రణాళిక అవసరం

## ■ స్థానిక సంస్థల ఎన్నికల్లో మా మద్దతు వీరికే అంటున్న స్థానికులు








**చుంచుపల్లి (కొత్తగూడెం) ఆగస్టు 31 నవభూమి ప్రతినిధి:** జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉండి, కొత్తగూడెం జూబ్లీహిల్స్ అని పేరున్నా కూడా సమస్యలకు మాత్రం కొదవలేదు. తమ చుంచుపల్లి తండా గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ ప్రజలు కోరుకుంటున్న కొన్ని ముఖ్యమైన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మెయిన్ రోడ్ నుండి వాగు వరకు రెవిన్యూ రికార్డు ప్రకారంగా ఉన్న 50 అడుగుల రోడ్డు విస్తరణ చేయాలి.
2. వాగు పై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.
3. గ్రామంలో ప్రతి వీధికి రోడ్డు వేయాలి.
4. సైడ్ డ్రైనేజి నీరు లోతట్టు ప్రాంతం గుండా వెళ్లేలాగా కాలువలు పునరుద్దరణ చేపట్టాలి.
5. రోడ్డును ఆక్రమించి కట్టిన కట్టడాలు ఏమున్నా పక్షపాతం లేకుండా తొలిగించాలి.
6. గ్రామంలోని ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తప్పనిసరిగా ఒక పరిశ్రమ ఏర్పాటు చేయించాలి.
7. గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించాలి.
8. గ్రామంలో తప్పనిసరిగా కమ్యూనిటి హాల్ ఏర్పాటు చేయించాలి.
9. పాఠశాల ఆవరణలో ఎలాంటి కార్యక్రమం చేపట్టకూడదు.
10. గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించాలి.
11. యువత చెడుదారి పట్టకుండా విద్యా, ఉద్యోగం, క్రీడల వైపు మళ్లే లాగా గట్టిచర్యలు చేపట్టాలి.
12. ప్రతి వీధికి ప్రముఖుల పేరు పెట్టాలి.
13. గ్రామంలో సేవాలాల్ విగ్రహం పెట్టాలి.
14. నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి.
15. ఐటిడిఏ ద్వారా అందించే అనేక రకాల లోన్లు, ఫలాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలి.
16. యువత చదువుకోవడానికి అన్ని రకాల పుస్తకాలతో లైబ్రరీ ఏర్పాటు చేయాలి.
17. వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా ఊరంతా సోలార్ ప్యానల్ లు బిగించాలి.
18. సింగరేణి సంస్థ ద్వారా గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలి.
19. సింగరేణి, నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, బిపిఎల్, కెటిపిఎస్ ఇతర సంస్థల నుండి ఇచ్చే సిఎస్ఆర్ ఫండ్ ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలి.
20. గ్రామంలో ప్రతి వీధికి కనీసం 20 కి తక్కువకాకుండా మొక్కలు నాటాలి.
21. ముత్యాలమ్మ గుడి నుండి బైపాస్ రోడ్డు వరకు 30 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టాలి.

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటకు సిద్దంగా ఉన్నది. కావున చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ కి సర్పంచ్ గా, ఎంపిటీసీ గా నిలబడాలని అనుకునే వారు పై 21 అంశాలు తప్పకుండ అమలయ్యేలా చూడాలని, అలా చూసే వారికే చుంచుపల్లి తండా ప్రజల మద్దతు ఉంటుందని స్థానికుడైన సోషల్ వర్కర్ భూక్యా మోహన్ తెలిపారు.

# పదవి విరమణ చేసిన స్వామివారి ఆలయ సూపరింటెండెంట్‌కు ఘన సన్మానం





**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 31:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సూపరింటెంట్ కే విజయ కుమారి ఆదివారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆలయసిబ్బంది,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. విజయ కుమారి భర్త ప్రభాకర శాస్త్రి స్వామివారిఆలయంలో టైపిస్టుగాపనిచేస్తూ అకాలమృతి చెందగా కారుణ్యనియమకాలలోవిజయకుమారి కి ఉద్యోగం కల్పించారు. స్వామి వారి ఆలయంలో గత 20సంవత్సరముల నుండి వివిద హోదాలో పనిచేస్తూ సూపరింటెంట్ గా పనిచేస్తూ ఆదివారం విజయకుమారి పదవివిరమణ పొందారు. ఆమెనుఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు దంపతులు,ఆలయ అర్చ కులు,సిబ్బంది శాలువాలు కప్పి,పూల మాలలువేసి ఘనంగా సత్కరించారు. పలువురు వక్తలు విజయ కుమారి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,జిల్లా అర్చకుల సంఘం అధ్యక్షులు వీరభద్రశర్మ,జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు ఎస్.వి. కృష్ణాచార్యులు, రామశర్మ,మాజీ ఈవో లు అల్లూరివిష్ణుమూర్తి,లక్ష్మణమూర్తి,ఖమ్మం కెవిఆర్ (గ్రానైట్స్) అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మలకుమారి దంపతులు, సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాస రావు,వెన్నపూస కృష్ణారెడ్డి,ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ అంకిరెడ్డి,గొల్లపూడి వెంకటేశ్వరరావు,అర్చకులు,సిబ్బంది, మండల డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,డాక్టర్ విజయభాస్కర్, విజయకుమారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు,గ్రామస్తులుపాల్గొన్నారు.